ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -275 పేజీలు - 08 వెల - 04/-

ఆదివారం 10 ఆగస్టు 2025

# మళ్లీ జన్మంటూ ఉంటే ఏజెన్సీలో పుడతా..!!

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు

- ఇది దేవుడు సృష్టించిన అద్భుతం...
- మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా: సీఎం చంద్రబాబు
- గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3ను పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన
- ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు
- గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం
- గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయిందని విమర్శ
- అరకు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి

అల్లూరి **ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.



మిగతా 2లో.

# ఈసీ సంచలనం..

## 334 రాజకీయ పార్టీలపై వేటు

- గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడమే కారణం
- రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు
- ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఈసీ కీలక నిర్ణయం
- తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య
- దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి

**ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.




మిగతా 2లో.

# పులివెందుల జడ్పీ ఉప ఎన్నిక రగడ...



- విజయవాడలో ఈసీ కార్యాలయం ఎదుట వైసీపీ నేతల ధర్నా
- పులివెందుల జడ్పీ ఉప ఎన్నికలో పోలీసుల తీరుపై నిరసన
- ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- తమ నాయకులపై దాడులను పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శ
- పోలీసులు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని ధ్వజం

అమరావతి, **ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

పులివెందుల నియోజకవర్గంలో జరుగుతున్న జిల్లా పరిషత్ ఉప ఎన్నికల్లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు విజయవాడలో ఆందోళనకు దిగారు. పోలీసుల తీరుకు నిరసనగా రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ, మిగతాది 2లో...

# 6 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

వాటిలో ఎఫ్-16లు కూడా ఉన్నాయి

ఎస్400 గేమ్ చేంజర్..

వైమానిక దళాధిపతి ఏపీ సింగ్



2లో.

# తెలంగాణలో ఎన్టీపీసీ రూ. 80 వేల కోట్ల ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు



హైదరాబాద్, **ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

తెలంగాణకు పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ (నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని

మిగతా 2లో.

# ఏపీ పోలీసింగ్ భేష్

- ఇండియా జస్టిస్ రిపోర్టులో 2025లో 2 వ స్థానం
- వైసీపీ హయాంలో పోలీసు వ్యవస్థ దుర్వినియోగం
- నాటి పాలకుల నిర్వాకంతో 2022లో 5వ స్థానం
- కూటమి రాకతో గాడినపడ్డ శాంతిభద్రతలు
- జైళ్ల శాఖ పనితీరులో 4వ ర్యాంకు
- పోలీసు శాఖలో మహిళల భాగస్వామ్యంలో ఏపీ టాప్
- ఖైదీల సంక్షేమంలోనూ మన రాష్ట్రమే బెస్ట్
- అగ్రస్థానంలో నిలబెడతాం: సీఎం చంద్రబాబు

%అమరావతి, **ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

ప్రజలకు సత్వర న్యాయం అందించటంలో, పటిష్టమైన శాంతిభద్రతల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ పనితీరు గతం కంటే చాలా మెరుగైంది. ఈ విషయం శనివారం విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్ – 2025లో స్పష్టమైంది. జాతీయ స్థాయిలో ఆ రిపోర్టు ఓవరాల్ ర్యాంకింగ్‌లో ఆంధ్రప్రదేశ్ 2వ స్థానాన్ని దక్కించుకుంది.




# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

## గాంధీ సరోవర్ వద్ద ఓఆర్ఆర్‌పై నిర్మాణం

### బహుళ ప్రయోజనాలతో మూసీ పునరుజ్జీవం : సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్ : ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అదేశించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం గా హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్‌ఆర్‌పై 'గేట్ వే అఫ్ హైదరాబాద్' నిర్మించాలని సూచించారు.

మిగతా 2లో.



# రక్షా బంధన్తో బంధాలు మరింత బలోపేతం

- ప్రముఖుల శుభాకాంక్షల వెల్లువ
- ప్రత్యేక పర్వదినం రోజ అందరికీ విషెస్ : మోదీ
- మీ అందరికీ అన్నగా నేనున్నా: చంద్రబాబు
- మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : రేవంత్రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**

అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమ, అప్యాయత, నమ్మకాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సంద ర్భంగా ప్రధానితో పాటు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు, ఇతర రాజకీయ ప్రముఖులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్ర జలకు శుభాకాంక్షలు తెలిపారు.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "ఈ ప్రత్యేకమైన రాఖీ పండుగ సందర్భంగా అందరికీ నా శు భాకాంక్షలు" అని పోస్ట్ చేశారు.

మిగతా 2లో.



# రక్షా బంధన్తో బంధాలు మరింత బలోపేతం





**(మొదటి పేజి తరువాయి)**
సోదర, సోదరీమణుల మధ్య ఉండే విడదీయరాని ప్రేమ, విశ్వాసం, రక్షణ అనే బంధానికి అంకితమైన పవిత్రమైన పండుగ 'రక్షాబంధన్ "ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాం క్షలు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు.
అన్నా చెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ 'నీ కోసం నేనున్నాను' అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకమ ని అన్నారు. మీ అందరికి అన్నగా.. మీకు రక్షణ కల్పించే, మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాది అని ఆడబిడ్డలకు భరోసా ఇచ్చారు... మహిళల బాగుకోసం అహర్నిశలూ పని చేస్తానని హామీ ఇచ్చారు.ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం, ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయా లన్న సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు.అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా... ప్రజలందరికీ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "రక్షాబంధన్ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, నిబద్ధతకు చిహ్నం" అని పేర్కొన్నారు. శ్రావణ మాస పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ, అన్నాచెల్లెళ్ల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంద ని అన్నారు.

# మళ్లీ జన్మంటూ ఉంటే ఏజెన్సీలో పుడతా..!!



**(మొదటి పేజి తరువాయి)**
గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు.
ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.
గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు.
ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఏపీ పోలీసింగ్ భేష్

**(మొదటి పేజి తరువాయి)**
ఇండియా జస్టిస్ రిపోర్టును 2019 నుంచి టాటా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రకటిస్తున్నారు. ప్రస్తుతం ఇచ్చిన నివేదిక నాలుగోది. సుదీర్ఘ అధ్యయనం తర్వాత రాష్ట్రాలకున్న సత్వర న్యాయాన్ని వెలువరించే సామర్థ్యాన్ని అంచనా వేసి ఈ నివేదికను విడుదల చేస్తారు. ముఖ్యంగా పోలీసు, న్యాయ, జైళ్ల శాఖల పనితీరుతో పాటు బాధితులకు న్యాయ సహాయం(లీగల్ ఎయిడ్) అందుతున్న తీరును అధ్యయనం చేసి ఈ నివేదిక రూపొందించారు. రాష్ట్రాల మానవహక్కుల కమిషన్ల పనితీరునూ అధ్యయనం చేసి నివేదికలో పొందుపరిచారు. పోలీసుశాఖ పనితీరు పరంగా ఏపీ 2వ స్థానంలో ఉంది. జైళ్ల శాఖ పనితీరులో 4వ స్థానంలో, న్యాయశాఖ పనితీరులో 5వ స్థానంలో, లీగల్ ఎయిడ్ పరంగా 5వ స్థానంలో ఉంది.
వైఎస్ జగన్ హయాంలో రాజకీయ ప్రతీకారాలు, ప్రతిపక్ష నాయకుల్ని టార్గెట్ చేసేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు. దీంతో 2022లో ఇచ్చిన ఇండియా జస్టిస్ రిపోర్టు ర్యాంకుల్లో వెనకబడి ఏపీ 5వ స్థానానికి పడిపోయింది. 2019 నుంచి 2024 వరకు సత్వర న్యాయంతో పాటు ఇతర అంశాల్లో వెనుకబడిన రాష్ట్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాడిన పడిందని, చట్టబద్ధ పాలన తిరిగి వచ్చిందని ఇండియా జస్టిస్ రిపోర్టు వెల్లడించింది. పోలీసింగ్తో పాటు న్యాయసహకారాన్ని అందించటంలో ఏపీ పనితీరు మెరుగైనట్టు నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పోలీసింగ్, న్యాయవ్యవస్థ పనితీరు, సామాజిక, చట్టపరమైన పాలన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీకి ర్యాంకింగ్ ఇచ్చినట్లు నివేదిక పేర్కొంది. మొత్తం పది పాయింట్లకు 6.78 స్కోర్తో జాబితాలో మొదటి స్థానాన్ని కర్ణాటక దక్కించుకుంది. 6.32 స్కోరుతో ఏపీ రెండో స్థానంలో నిలిచింది. తర్వాత స్థానాల్లో తెలంగాణ, కేరళ, తమిళనాడు వరుసగా ఉన్నాయి.
ఖైదీల సంక్షేమం విషయంలోనూ ఏపీ టాప్లో ఉంది. ఒక ఖైదీకి రోజుకి రూ. 500 ఖర్చు చేస్తూ ఏపీ దేశంలోని మిగిలిన రాష్ట్రాలకన్నా ముందు వరుసలో ఉంది. పోలీసు శాఖలో ఖాళీల భర్తీ విషయంలోనూ ఏపీ మెరుగ్గా ఉంది. పోలీసు కానిస్టేబుల్స్, పోలీసు అధికారుల ఖాళీలు జాతీయ సగటు కన్నా ఏపీలోనే తక్కువగా ఉన్నాయి. ఏపీలో కేవలం 10 శాతం మాత్రమే ఖాళీలు ఉండగా, తెలంగాణలో 13 శాతం ఖాళీలు ఉన్నాయి. అలాగే పోలీసు అధికారుల్లో ఎస్టీ కోటాను పూర్తిస్థాయిలో భర్తీ చేసిన ఘనత ఏపీకి దక్కింది. పోలీసు శాఖలో ఎస్సీ అధికారుల ఖాళీలు ఏపీలో 10 శాతం ఉండగా, తెలంగాణలో 11 శాతం ఉన్నాయి. ఏపీ పోలీసు శాఖలో మహిళల భాగస్వామ్యం 22 శాతం ఉంది. ఇది దేశంలోని మిగిలిన రాష్ట్రాల కన్నా ఎక్కువ. తెలంగాణలో మహిళల భాగస్వామ్యం 9 శాతం మాత్రమే.

**ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం: చంద్రబాబు**
ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో ఏపీని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు న్యాయ సహాయం, పోలీసింగ్ సహా వివిధ విభాగాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో నిలవడంపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. దేశంలో రెండో స్థానంతో ఏపీ కీలకమైన మైలురాయిని అందుకున్నా.. సంతృప్తి చెందడంలేదన్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే వరకు నిర్విరామంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.
గత మూడేళ్లుగా పరిశీలిస్తే రాష్ట్రంలో ప్రతి మూడు కేసుల్లో ఒక కేసు పెండింగ్లో ఉంటోంది.
ఏపీలోని 58 శాతం పోలీసుస్టేషన్లలో మాత్ర మే ఒక్కటైనా సీసీ కెమెరా ఉంది. మిగిలిన పోలీసుస్టేషన్లలో సీసీ కెమెరాలు లేవు.
దేశవ్యాప్తంగా మిగిలిన పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే హైకోర్టు, జిల్లా కోర్టుల్లో పోస్టుల ఖాళీలు ఏపీలోనే చాలా తక్కువగా ఉన్నాయి. హైకోర్టులో 19 శాతం, జిల్లా కోర్టుల్లో 12న ఖాళీలు మాత్రమే ఉన్నాయి.
న్యాయ సహాయానికి కేటాయిస్తున్న బడ్జెట్ను పూర్తిస్థాయిలో వినియోగించడంలో ఏపీ ముందంజలో ఉంది

# 334 రాజకీయ పార్టీలపై వేటు

**(మొదటి పేజి తరువాయి)**
ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది.ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది.అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

**(మొదటి పేజి తరువాయి)**
ఓఆర్ఆర్కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివద్ధి చేసి మరోవైపున బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు. అందుకు తగినవిధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్కు చేరుకునేందుకు ప్రయాణా లకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని 'గేట్ వే అఫ్ హైదరాబాద'గా డిజైన్ చేయాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్జోన్గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలనీ, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ పరిస్థితులను బట్టి ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని చెప్పారు.తాగునీటితోపాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలనీ, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని సీఎం చెప్పారు. ఉస్మాన్సాగర్ హిమాయత్సాగర్ తాగునీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్గ్రౌండ్లో భారీగా వాటర్ స్టోరేజీ సంపు నిర్మించే సదుపాయాలు, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీసరోవర్ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసే పనులకు వాటర్ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# 6 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

### వాటిలో ఎఫ్-16లు కూడా ఉన్నాయి
### ఎస్400 గేమ్ చేంజర్..
### వైమానిక దళాధిపతి ఏపీ సింగ్

బెంగళూరు **ఆగస్టు 9ఆంధ్ర ప్రగతి**
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో వాయుసేన కీలక పాత్ర పోషించిందని ఎయిర్చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. దాయాది దేశానికి చెందిన ఓ పెద్ద విమానం సహా 6 యుద్ధవిమానాలను నేలకూల్చామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతల లక్ష్యాలపై జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్దదని పేర్కొన్నారు. బెంగళూరులో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ వైమానిక సామర్థ్యాన్ని దెబ్బతీశామన్నారు. పలు ఎఫ్16ఎస్ యుద్ధ విమానాలను నేలకూల్చడంతోపాటు, ఒక హ్యాంగర్ను కూడా ధ్వంసం చేశామని తెలిపారు. అదేవిధంగా ఒక పెద్ద విమానాన్ని కూడా కూల్చివేసినట్టు వెల్లడించారు. మానవ రహిత వైమానిక వాహనాలు సహా డ్రోన్లు, క్షిపణులను కూడా నేలమట్టం చేశామని, అవి భారత భూభాగంలోనే కూలిపోయాయని తెలిపారు. ప్రధానంగా సుక్కూర్ వైమానిక స్థావరంపై జరిపిన దాడిలో యూఏవీ హ్యాంగర్, రాడార్ వ్యవస్థను



ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వీడియోలను ప్రదర్శించి.. పాక్లోని సుక్కూర్ వైమానిక స్థావరం లో దాడి తర్వాత నెలకొన్న పరిస్థితిని వివరించారు. సర్గోధా స్థావరంలోని ఎఫ్-16ఎస్ యుద్ధ విమానాలపై జరిపిన దాడి గురించి వివరిస్తూ.. తన రిటైర్మెంట్కు ముందు లభించిన అవకాశంగా పేర్కొన్నా రు. ఇటీవల భారత ప్రభుత్వం సేకరించిన ఎస్-400 రక్షణ వ్యవస్థ గేమ్ చేంజర్ వంటిదన్నారు. పాక్ యుద్ధ విమానాలు, మానవ రహిత విమానాలను ఈ వ్యవస్థ బలంగా ఎదుర్కొంటుందని తెలిపారు. అంతేకాదు.. అసలు భారత వైమానిక రక్షణ వ్యవస్థలోకి పాక్ చొరబడే అవకాశం కూడా ఉండదన్నారు.
సైనిక కార్యకలాపాలలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) పదవి అనేక మార్పులు తీసుకువచ్చిందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. సీడీఎస్ అన్ని వేళలా అందుబాటులో ఉండి.. తమకు ఎన్నో సూచనలు చేస్తున్నారన్నారు. అనేక విషయాలను కలిసి చర్చించినట్టు తెలిపారు. అదేవిధంగా 'ఆపరేషన్ సిందూర్'లో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. భద్రతా దళాలు, ఇతర ఏజెన్సీలు సంయుక్తంగా ముందుకు నడిచేందుకు దోహద పడ్డారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్లో భారత వైమానిక శక్తి సామర్థ్యం అందరికీ తెలిసిందన్నారు.
'ఆపరేషన్ సిందూర్' విషయంలో కేంద్రం సుస్పష్టమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించిందని అమ ర్ ప్రీత్ సింగ్ అన్నారు. అందుకే ఆపరేషన్ విజయవంతమైందన్నారు. వైమానికదళంపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, తాము స్వేచ్ఛగా పని పూర్తి చేశామన్నారు. "సైనిక దళాలపై ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మేం స్వేచ్ఛగా వ్యవహరించాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నాం. పక్కా ప్రణాళికలు రూపొందించుకున్నాం. రాజకీయ సంకల్పం సుస్పష్టంగా ఉండడం మరింత కలిసి వచ్చింది. అందుకే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది" అని అన్నారు.

## తెలంగాణలో ఎన్టీపీసీ
# రూ. 80 వేల కోట్ల ఫ్లోటింగ్ సోలార్ పెట్టుబడులు

**(మొదటి పేజి తరువాయి)**
సంస్థ ప్రతినిధులు వివరించారు.ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టు లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు.పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# పులివెందుల జడ్పీ ఉప ఎన్నిక రగడ...

**(మొదటి పేజి తరువాయి)**
పులివెందులలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ప్రత్యర్థులు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఫిర్యాదులు చేసినా స్వీకరించకుండా, బాధితులనే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు పూర్తిగా అధికార పార్టీకి కొమ్ముకాస్తూ, శాంతిభద్రతలను గాలికొదిలేశారని వారు ధ్వజమెత్తారు. ఉప ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పోలీసులు విఫలమయ్యారని వైసీపీ నేతలు విమర్శించారు. తమ నాయకులపై జరుగుతున్న దాడులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని వారు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. పోలీసుల పక్షపాత వైఖరిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వారు కోరారు. ఈ ధర్నాతో ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 10 ఆగస్టు 2025

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## గిరిజనుల పిల్లలను పాఠశాలలకు పంపాలి. -సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలకు కృషి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.













**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 09:** గిరిజనుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేయడంతో పాటు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో గిరిజన బాలబాలికల కోసం 13 ఆశ్రమ పాఠశాలలు, 9 గిరిజన వసతి గృహాలను ఐటిడిఎ, గిరిజన సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిలో సరైన మౌలిక సదుపాయాలు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా చెంచుగూడాలలోని తల్లిదండ్రులు కూడా వారి పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని పాఠశాలలకు పంపాలన్నారు. చదువుతోపాటు వారికి నచ్చిన అంశాలపై దృష్టి సారించేలా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. తద్వారా వారి జీవితంలో ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యావంతులైనప్పుడే తల్లిదండ్రులు వారికి వివాహం గురించి ఆలోచించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చెంచుగూడాలలోని గిరిజనులకు ఆరోగ్యపరమైన సహాయ సహకారాలు అందించేందుకు క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయడం జరుగుతోందన్నారు. జిల్లా అధికారులు చెంచుగూడాల పర్యటనలకు వెళ్ళినప్పుడు వారు చెడు వ్యసనాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించడంతోపాటు వారి జీవనోపాధికి అవసరమైన మెరుగుపరుచుకోవడం పట్ల అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వారి జీవనోపాధికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేస్తుందన్న విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. చెంచుగూడాలలోని పివిటీజీలకు ఇళ్ల నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా లక్ష ఎనభై వేలు, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిఎం జన్మన్ ద్వారా 600 ఇళ్లకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన సంఘాల నాయకులు కూడా ముందుకు వచ్చి వారికి ఇల్ల నిర్మాణాలు చేయించేలా చూడాలని గిరిజన సంఘాల నాయకులకు కలెక్టర్ సూచించారు.
అంతకుముందు జిల్లా కలెక్టర్ గిరిజన సంఘాల నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



కార్యక్రమంలో భాగంగా గిరిజన వేషధారణలో చిన్నారులు వేసిన నృత్యాలు చూపరులను అలరించాయి.
అనంతరం గిరిజన సంఘాల నాయకులు ప్రపంచ ఆదివాసి దినోత్సవం విశిష్టతను వివరించడంతోపాటు వారి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా ఆదివాసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గిరిజన సంఘాల నాయకులను జిల్లా కలెక్టర్ శాలువా, మొమెంటుతో సత్కరించారు.













# చిన్నకంబలూరు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 09:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి ప్రమోద్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస, పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో శుక్రవారం రాత్రి రుద్రవరం సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు.
శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు,
రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు, సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత ఏపీకే ఫైల్ పై ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు.
రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు.
గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# మినీ గోకులం నిర్మాణాలకు దరఖాస్తులు ఆహ్వానం.

## ఇన్చార్జి - ఎంపీడీవో శ్రీనివాసులు శర్మ.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 09:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల పాడి పరిశ్రమ ద్వారా జీవనాధారం కొనసాగిస్తున్న అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు. 5 ఎకరాల లోపు తక్కువ ఉన్న రైతులు , బర్రెల ద్వారా జీవనోపాధి కొనసాగిస్తూ ఇంటి స్థలం కలిగి ఉన్న రైతులుకు ప్రభుత్వం మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను మంజూరు చేసిందని అన్నారు. 2లక్షల రూపాయలు సబ్సిడీ కింద మినీ గోకులం లు నిర్మించుకోవడానికి దరఖాస్తులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఆసక్తి కలిగిన కలిగిన పాడి పరిశ్రమ రైతులు ఉపాధి హామీ పథకం ఆఫీస్ లో గాని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కానీ దరఖాస్తులు ఇవ్వ వచ్చునని తెలిపారు. పాడి పరిశ్రమ రైతులు. కోళ్లకు మరియు గొర్రెలకు కూడా ఇటువంటి గోకులం షెడ్డు నిర్మాణాలు చేపట్టుటకు అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు.

# ప్రాఫిట్ షూ కంపెనీ షోరూమ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 09:** నంద్యాల పట్టణంలోని సీపీ కాంప్లెక్స్ పక్కన ఏర్పాటు చేసిన నూతన ప్రాఫిట్ షూ కంపెనీ షోరూమ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ ఎండి ఫయాజ్ పాల్గొని, తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం నంద్యాలలో ప్రజలకు నాణ్యమైన ప్రీమియం బ్రాండ్లకు చెందిన ఫుట్వేర్ను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందదాయకమని నంద్యాల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు కామినేని మల్లికార్జున, అఫ్జల్ భాష, సర్దార్, షోరూం నిర్వాహకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టిన..సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 09:** శనివారం నాడు ఆసుపత్రి పరిధిలోని శిరివెళ్ళ - 3 సచివాలయం నందు డెంగ్యూ అనుమానిత కేసు నమోదు కావడం వలన డెంగ్యూ నివారణ చర్యలలో భాగంగా సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి, మరియు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ఆరోగ్య సిబ్బందితో కలిసి లార్వా వ్యతిరేక అబేట్ మందులను మురికి కాలువల యందు స్ప్రే చేయించడం జరిగినది. మరియు డెంగ్యూ అనుమానిత ఇంటికి చుట్టుపక్కల 50 ఇళ్లలో ఇంటి లోపల పైరుత్రం స్ప్రే చేయించడం జరిగింది. మరియు డెంగ్యూ వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. మరియు కంటైనర్ సర్వే చేయించి నీటి నిల్వలను తీసివేయడమైనది. ఈ సందర్భంగా సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగ్యూ వ్యాధిని అదుపు చేయవచ్చని తెలిపారు. మరియు ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని ఇతర ఏ విధంగానూ డెంగ్యూ వ్యాపించదని తెలిపారు. రోగగ్రస్తుని కుట్టిన దోమ ఆరోగ్యవంతున్ని కుడితే డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. డెంగ్యూ దోమల వల్ల వచ్చే అంటు వ్యాధి అని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత దోమలు రాకుండా మస్కిటో రిఫలెంట్ వినియోగించడం వేగంగా వైద్య సహాయం తీసుకోవడం డెంగ్యూ ప్రభావతం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. వర్షాకాలంలో నీటినిల్వలలో మస్కిటో బ్రీడింగ్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే దోమల ద్వారా అంటువ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. వ్యాధి నుండి సరైన అవగాహన కలిగి ఉండి దోమల పెరుగుదలను గుడ్డు లార్వా ప్యూపా దశలలో అరికట్టడం వలన ఏడిస్ దోమ కాటు నుండి రక్షణ పొంది డెంగ్యూ మరియు ఇతర దోమల వల్ల వచ్చే ప్రమాదకరమైన ప్రజారోగ్య సమస్య అయిన అంటువ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఫ్రైడే ఫ్రైడే పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకుని చికిత్స చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మలేరియా డెంగు ఆరోగ్య సహాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆదివాసిల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

**ఇప్పటికీ అంధకారంలో ఆదివాసిల బ్రతుకులు. -కనీస అవసరాలు నోచుకోని ఆదివాసి గ్రామాలు.**

**ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకుముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**









**ఆంధ్ర ప్రగతి కాకినాడ ఆగస్టు 09:**
స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసిల బ్రతుకులు అంధకారంలో ఉన్నాయని గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శనివారం కాకినాడ నగరంలోని స్థానిక శ్రీ చల్ల జగన్నాథ శాస్త్రి ఫంక్షన్ హాల్ లో గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ ఎల్ మధు కుమార్ అధ్యక్షతన ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసిల పోరాటయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు విద్యార్థిని విద్యార్థులతో అనాదిగా వస్తున్న ఆదివాసి సాంప్రదాయ వివిధ సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిపిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి సభను ప్రారంభించారు. సభనుద్దేశించి వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆదివాసులకు ఇప్పటికీ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు లేక ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో లక్షలాదిమంది ఆదివాసి బిడ్డలు ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా ఆదివాసిల సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్న నేటికీ కూడా ఆదివాసి గ్రామాలకి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడం వల్ల అనారోగ్యం సంభవిస్తే నేటికీ కూడా గర్భవతులను సైతం డోలిలా మీద తీసుకెళ్లే దుస్థితి ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రతి ఏటా వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వల్ల అనారోగ్యాలకు గురై సరైన వైద్యం అందకపోవడం వలన వందలాదిమంది ఆదివాసులు మృతి చెందుతున్నారన్నారు.
ఆదివాసి ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు.
రేషన్ బియ్యం కోసం 15 కిలోమీటర్ల దూరం వెళ్లి కాలినడక ద్వారా తీసుకోవాల్సి వస్తుందని తెలిసిన ప్రభుత్వాలు ఏమాత్రం కనికరం చూపడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల సంక్షేమం కోసం ప్రతి ఏటా వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారే తప్ప అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఆదివాసులు గ్రామాలు నేటికీ ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆదివాసిల బ్రతుకులు నేటికీ అరణ్యరోధనగానే ఉన్నాయి. ఏ అధికారి గానీ, పాలకులు కానీ అక్కడ నివసిస్తున్న ఆదివాసిల దగ్గర కెళ్ళి బాగోగుల గురించి వారి ఆరోగ్యం గురించి జీవిస్తున్న విధానంపై పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి తరపున మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అరకులో ఎన్నికల బహిరంగ సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 ని పునరుద్ధరిస్తామని ఆదివాసీల చట్టాలను పునర్ ప్రతిష్టించి ఆదివాసిల హక్కులను ప్రయోజనాలను కాపాడుతానని చెప్పి అధికారంలో వచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆదివాసి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోకపోవడం మోసం చేయడమేనన్నారు. ఆదివాసిలకి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక చట్టాలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వాలు అమలు చేయడంలో ఘోర విఫలమయ్యాయి అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం అంటే పాలకులకి, ప్రభుత్వాలకు కేవలం ఆటపాట అనుకుంటున్నాయన్నారు. నిజమైన ఆదివాసి దినోత్సవం అంటే అంతరించిపోతున్న ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలను ఆచార్య వ్యవహార జీవన విధానాలను వేష భాషలను పునరుద్ధరించడం, భావితరాలకు అందించడం అన్నారు. అంతేకాకుండా ఆదివాసుల సంక్షేమం, అభివృద్ధి విద్యా ఉపాధి రంగాలను మెరుగుపరచడమే నిజమైన ఆదివాసుల దినోత్సవం. ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆదివాసిల ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కె రాజు నాయక్ యువజన అధ్యక్షులు హనుమంతు నాయక్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల జడ్పీటీసీ బై ఎలక్షన్స్ లో

# టీడీపీని భారీ మెజారిటీ తో గెలిపిద్దాం.

**-వై. నాగేశ్వరరావు, డీసీఎంస్ చైర్మన్.**





**ఆంధ్ర ప్రగతి కడప ఆగస్టు 09:**
తెలుగుదేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పులివెందుల మండలం జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి బై ఎలక్షన్ సందర్భంగా ఇంచార్జి మినిస్టర్ సవితమ్మ, జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ స్టేట్ అబ్బర్వర్ అమర్నాథ్ రెడ్డి, డీసీఎంస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.గోవింద నాయుడు ఇతర టీడీపీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించి జడ్పీటీసీ ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీ గెలిచేందుకు రాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి దిశా నిర్దేశాలు చేయడం జరిగింది. పులివెందుల మండలం ఎర్రిపల్లె గ్రామంలో ఇంటింటి కి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ జెడ్పిటిసి ఎలక్షన్ ప్రచారంలో డీసీఎంస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, బిసి సెల్ జోనల్ కోఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి గోవింద నాయుడు, గ్రామ టీడీపీ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, గురునాథ్ రెడ్డి అంకిరెడ్డి, నారాయణరెడ్డి, అంజి రెడ్డి, కాసిం సాహెబ్ దూదేకుల బాబు, దూదేకుల గఫూర్ తదితర ముఖ్య నాయకులు ప్రచారం లో పాల్గొని టీడీపీ ప్రభుత్వం ఏడాది లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వైసీపీ పాలనలో రాష్ట్రం ఎలా రాక్షస కాండగా మారిందో ప్రజలకు తెలుసని పులివెందుల వైసీపీ కంచుకోట కాదని ప్రజలలో మార్పు వచ్చిందని గతేడాది ఎన్నికలు నిరూపించాయి. ప్రజలు అభివృద్ధి కోరుతున్నారు, రాజకీయ మార్పు కోరుతున్నారని, టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎలా అభవృద్ధి చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని ఈ సారి జడ్పీటీసీ ఎలక్షన్స్ లో టీడీపీ ప్రభుత్వం భారీ మెజారిటీ తో గెలుపొందుతుందని తెలియజేసారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నాయో తమ నియోజకవర్గనికి ఏ సౌకర్యలు కావాలో ప్రజలనుండి తెలుసుకోవడం జరుగుతుంది.

## పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 09:**
నంద్యాల జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమం కొరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని డి.ఎస్.పి కార్యాలయం వద్ద గల ప్రత్యేక భవనంలో పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ ను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం నాడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తుంది. ఈ ఆసుపత్రి సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు బిపి ,షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం మరియు ప్రత్యేక వైద్య సేవలను కూడా అందిస్తాయి. ఈ హాస్పిటల్ ద్వారా పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను సులభంగా పొందగలుగుతారు, తద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద. జావళి ఆల్ఫోన్స్ , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సాయి శ్వేత ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీ కొత్తూరు సుబ్బరాయుని క్షేత్రంలో

# అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రతము..!

**-పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు. -ఆలయ ఈ.వో.ఎం.రామక్రిష్ణ.**







**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఎస్. కొత్తూరు ఆగస్టు 09:**
ప్రముఖ శైవక్షేత్రం లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవము పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రావణ శుక్రవారం ను పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ ఈ.వో.ఎం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణస్వామి, సురేష్ శర్మ, సుబ్బయ్య శర్మ లు మొదటగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మంటపము నందు వరలక్ష్మి దేవిని ప్రత్యేకముగా అలంకరించి, వేదికన హాజరైన గ్రామ పుణ్య స్త్రీలు భక్తులతో వరలక్ష్మీ వ్రతమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. హాజరైన భక్తులందరి వ్రత పూజ సామాగ్రి అయిన టెంకాయలు, రవిక, పూలు గాజులు పసుపు కుంకుమ వగైరా సామాగ్రి దేవస్థానము వారు ఉచితంగా అందించి వారిచే సాముహిక వరలక్ష్మి వ్రతమును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి అన్నప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సిఐ. కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై టి. నరేంద్ర కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ దళ పోలీసులకు విద్యార్థినుల తిరంగా రాఖీలు.





**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 09:**
యువజన సర్వీసుల శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా
ఏపీ స్పెషల్ పోలీస్ 2 వ బెటాలియన్ సాయుధ దళ పోలీసులకు కృష్ణా నగర్ బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థినులచే తిరంగా రాఖీలు కట్టించడం జరిగింది. ఈ సందర్భంగా డా" కె.వేణు గోపాల్ మాట్లాడుతూ దేశ శాంతి భద్రతకు, సమగ్రతకు అహర్నిశలు పాటుపడుచున్న సైనికులు, సాయుధ దళ పోలీసుల సేవలు వెల్లకట్టలేనివని,వారి సేవలను అభినంధించే ఉద్దేశం తో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా విద్యార్థినులచే తిరంగా రాఖీలు కట్టించడం జరుగుతున్నదని తెలిపారు.ఎ పి ఎస్ పి అసిస్టెంట్ కామాండెంట్ (డి యస్ పి ) మహబూబ్ బాషా మాట్లాడుతూ చిన్నారులు మా వద్దకు వచ్చి రాఖీలు కట్టి వారి దేశ భక్తిని చాటుకొనడం ఆనందదాయకం అని, ప్రతి పౌరుడు దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని మనకు స్వాతంత్రం సాధించిన మహనీయుల త్యాగాలను మరువరాదనీ తెలిపారు, దేశాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.దేశ సేవలో పాలు పంచుకుంటున్న పోలీసులకు సోదరులుగా భావించి రాఖీలు కట్టడం మా అదృష్టమని, ఈ అవకాశం కల్పించిన అధికారులకు, విద్యార్థినులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మండల విధాశాఖధికారి శ్రీనివాసులుఅసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసుల మొదలగు వారు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహను కలిగించేవి పండుగలే

**దేవుడు దేశము వేరుకాదు, దేశ సేవ దైవసేవయే.**

**తితిదే ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం.**





**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 09:** దేవుడి సేవ దేశ సేవ వేరు కాదని, దైవభక్తితో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని అందుకు అందరు కంకణ బద్దులు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ గోదా రంగనాథ స్వామి దేవస్థానం గోదాగోకులం నందు ఏర్పాటుచేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో రక్షాబంధన్ సందేశాన్ని వివరించారు. దేశము సురక్షితంగా ఉంటే ధర్మము సురక్షితంగా ఉంటుందని, భక్తి భావన పెరుగుతుందని, ప్రజలలో సమైక్యత భావన నెలకొనుటకు పండుగలు ఎంతో దోహదపడతాయని తుమ్మేపల్లి శ్రీనివాసరావు అన్నారు. మన పూర్వీకులు నెలకొల్పిన ఆచారాలలో ఎంతో పరమార్థం దాగి ఉన్నదని తరిగొండ వెంగమాంబ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పసుపులేటి నీలిమ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు భక్తి భావనలు వ్యాప్తి చేయడం ఎంతో అవసరమని గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతు కర్నూలు గోదా గోకులంతో పాటు , నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఈ రక్షాబంధన్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదా గోకులం ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తల్లం నాగ నారాయణ రావు, వేముల జనార్ధన్, వేదపండితులు కృష్ణమాచార్యులు బృందం, ఇటిక్యాల పుల్లయ్య, నరహరి నాగభూషణం, లింగం వెంకట కృష్ణయ్య, సురేష్, కస్తూరి శేషయ్య, బాల సుధాకర్, సుదర్శన్ బాబు, మాకం శ్రీనివాసులు, సురేష్, పాలాది సుబ్రహ్మణ్యం, భీమిశెట్టి ప్రకాష్, చిత్రాల వీరయ్యతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

# రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు పట్టాల పంపిణీ ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

**2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తాం.**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీలో వర్చువల్ గా పాల్గొన్న సిఎం చంద్రబాబు.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 09:** 2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల ఇంటి స్థలం ఇస్తామనే హామీని అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో పేదలు రెండు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఈ విషయం ఇప్పటికే ఎమ్మెల్యేలకు చెప్పామని...పలుచోట్ల వారు చొరవ తీసుకుని అర్హులకు పట్టాలు ఇప్పించడం అభినందనీయమని అన్నారు. నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వర్చ్యువల్‌గా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారాయణ విన్నపం మేరకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆన్లైన్‌లో సీఎం పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 09:**



కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం" నిర్వహించబడుతుంది.ఈ సందర్భంలో డీఎస్పీ ఆళ్లగడ్డ కే. ప్రమోద్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.రేవనూరు ,చాగలమర్రి, రుద్రవరం,ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కొవెలకుంట్ల మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. 1.ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయరాదు. 2 ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలి. 3డ్రైవర్ సీట్ కు ఇరుపక్కల ప్రయాణికులను కూర్చోబెట్టుకోరాదు. 4.ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగాపూర్వకంగా మెలగాలని, 5.మహిళలు చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, 6 రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని పోలీసు అధికారులు అవగాహన కల్పించడం జరిగింది.

# టీడీపీతోనే ఒంటిమిట్ట అభివృద్ధి.





**ఆంధ్ర ప్రగతి కడప ఆగస్టు 09:**ఒంటిమిట్ట పట్టణంలోని ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని. టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , కడప నగర మైనారిటీ నాయకులు అమీర్ బాబు, శాప్ ఛైర్మన్ రవినాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు కూలంకుశంగా వివరించడం జరిగింది. అలాగే టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవం కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే.

**-తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజా వైద్యశాల బెస్త మల్లికార్జున.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 09:** రాష్ట్రంలో బీసీల ఆత్మ అభిమానాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని బీసీలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో 34% రిజర్వేషన్ కల్పించడం ద్వారా తొలిసారిగ రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి రుణాలు ఇచ్చి బిసి లను పారిశ్రామికవేత్తలుగ తయారు చేసేందుకు ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల్లో సబ్సిడీ అందించి బీసీలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసిందని, వైసిపి గత ఐదేళ్లు బీసీల రాజకీయ రిజర్వేషన్ రద్దుచేసి కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి వైసిపి పార్టీ బీసీలను అనచి వేసిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే బీసీల అభ్యున్నతి పై ప్రత్యేక శ్రద్ధ చూపి, బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలన్ని అమలు చేసి బీసీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, చేనేత వర్గాలకు ఎన్నికల హామీ మేరకు పవర్ లూమ్ లకు నెలకు 500 యూనిట్లు హ్యాండ్లూమ్లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ హామీని అమలు చేసిందని చేనేత కార్మికులు కార్మిక సంఘాలు ఆదాయాన్ని పెంచి ఈ సంప్రదాయ వ్యాపారం సుస్థిరంగా ఉంచేందుకు కీలకంగా మారుతుందన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎన్నికల హామీ ఇచ్చిన మేరకు నాయి బ్రాహ్మణ సెలూన్లకు విద్యుత్ రైతుల నుండి 200 పెంచిందని దేవాలయాల పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25వేల గౌరవ వేతనం ఇస్తుందని.. కల్లుగీత కులాలకు ఎన్నికల హామీ ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, మద్యం షాపుల్లో 10 శాతం కేటాయిస్తూ దాదాపు 340 షాపులు కేటాయించిందని మద్యం షాపులు లైసెన్స్ ఫీజుల్లో సబ్సిడీ ద్వారా 110 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని, తాజాగ బార్ లలో కూడ 10% అనగ 84 భార్లను ఈ కూడా 10 అనగా 84 బార్లను కల్లుగీత సామాజిక వర్గాల వారికి కేటాయించిన ఘనత మన తెలుగుదేశం ప్రభుత్వం అధినేత చంద్రబాబు నాయుడు గారికి కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఆయన కొనియాడారు..కల్లుగీత పై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు నిరా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిర్దిష్టమైన విధానం తీసుకుని నీరా వ్యవస్థకు తోడుగా నిలుస్తుందని. బీసీలకు 50 సంవత్సరాలకే ?4,000 పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని బీసీలకు అండ తెలుగుదేశం పార్టీ జెండా మాత్రమేనని ఆయన తెలిపారు. బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బీసీలకు రక్షణ చట్టం రూపకల్పనకు శ్రీకారం చుట్టిందని ఈ చట్టం వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంగా నిలుస్తుందని... జగన్ హయంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన తెలిపారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో 1.50 లక్షల కోట్ల కేటాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చరని ఈ ఐదు సంవత్సరాలలో ఆ నిధులు ఖర్చు చేస్తామని కూటమిపాలనలో సబ్ ప్లాన్ నిధులను బీసీల స్వయం ఉపాధికి తోడ్పాటు అందించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు.గత వైసిపీ పాలన 75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిన ఘనత బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం బిసి లకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులు 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16,800.పదవులు దూరం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుందని.. తక్కువ జనాభా కలిగి ఉండి ఎన్నికల్లో పోటీ చేయలేని బలహీన వర్గాలకు నామినేటెడ్ రాజకీయ పదవుల్లో భాగస్వామ్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయనికి పెద్దపీట వేస్తుందని గతంలో ప్రాతనిథ్యం దక్కని వర్గాలకు పదవుల రూపంలో అవకాశాలు కల్పించి వారిని పాలనలో భాగస్వాములుగ మార్చే దిశగ అడుగులు వేసిందన్నారు. గత వైసిపి హాయంలో కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్ నిధులు కేటాయించె విధానాన్ని అమలు చేసిందన్నారు... కూటమి ప్రభుత్వం కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ 3 పథకం పునరుద్ధరించి 2025 -26 వార్షిక బడ్జెట్ 1000 కోట్లు కేటాయించిందని. ఐదేళ్లలో 5000 కోట్లు కేటాయించబోతుందని చేతివృత్తుల వారికి భరోసా కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు.

# పులివెందులకు కృష్ణమ్మ నీళ్లు తెచ్చింది సీఎం చంద్రబాబు.

**రఫ్ఫా రఫ్ఫా రాజకీయ స్కూల్ ప్రిన్సిపాల్ బెంగళూరుకు మకాం.**

**పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు ఖాయం.**

**పులివెందుల టీడీపీ జడ్ పి టి సి అభ్యర్థి కోసం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల ప్రచారం.**

**ఆంధ్ర ప్రగతి కడప ఆగస్టు 09:**



ఉమ్మడి ప్రభుత్వం ఉన్నంతకాలం రాష్ట్రంలో వైసీపీ రౌడీ రాజకీయాలు ఇక సాగవని, కృష్ణానది నీరు పులివెందులకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని, రఫ్ఫా రఫ్ఫా రాజకీయ స్కూల్ ప్రిన్సిపాల్ జగన్ బెంగళూరుకు మకాం మార్చాడని, ఇక్కడి వైసీపీ తమ్ముళ్లు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, వైసీపీ ఎన్ని ఆరాచకాలు, దౌర్జన్యాలు చేసినా పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు ఖాయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ధీమా వ్యక్తం చేశారు. శనివారం కడప జిల్లా పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలుపు కోసం ఆర్. తుమ్మలపల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ..రఫ్ఫా రఫ్ఫా రాజకీయాలు చేసే స్కూల్ పెట్టిన ప్రిన్సిపాల్ జగన్ మకాం బెంగుళూరుకు మార్చాడనీ, ఇక్కడ ఉన్న ఆయన అనుచరులు, వైసీపీ నాయకులకు దిక్కుతోచక ఏదేదో చేస్తున్నారన్నారు. దాడిలో గాయపడితే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జగన్ మామ గంగిరెడ్డి ఆసుపత్రికి ఎందుకు వెళ్లారని, ఊరూరా సాక్షి లైవ్ వాహనాలు దింపారు ఎందుకనీ, వాళ్లను మేము ఏమైనా చేస్తే ఇష్యూ చేయాలనా అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి నిలదీశారు. టీడీపీ ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలలో పోటీ చేస్తోందని, పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచి తీరుతుందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధీమా వ్యక్తం చేశారు. 2019 ఎన్నికప్పుడు సొంత చిన్నాన్ననే హత్య చేశారనీ, ఇలాంటి వాళ్ళు దౌర్జన్యాలు, దాడులు కాక ఇంకేం చేస్తారనీ ఆమె మండిపడ్డారు. ఈ ప్రచారంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పులివెందుల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురు నిందితులు అరెస్ట్.

**1,27,500/- రూపాయలు సుమారు 3 తులాల బంగారం స్వాధీనం. - ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్.**



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ క్రైమ్ ఆగస్టు 9**

నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ పట్టణం లో చోటుచేసుకున్న ఓ దొంగతనం కేసును ఆళ్ళగడ్డ పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

ఆగస్ట్ 2, 2025న సాయంత్రం ఆళ్లగడ్డ పట్టణం, హుస్సేన్ రెడ్డి వీధిలోని బొడ్డుగాళ్ళ సంజీవరాయుడు ఇంట్లో చోరీ జరిగింది. ఈ కేసులో నంద్యాల ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పర్యవేక్షణ లో ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, ఎస్సై జయప్ప తమ సిబ్బందితో విచారణ చేపట్టారు. శనివారం నాడు ఉదయం 10:30 గంటల సమయంలో అహోబిలం బైపాస్ రోడ్డులోని పీవీఎస్ఆర్ గోడౌన్ల వద్ద ఉన్న నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం, **నిందితుల వివరాలు:**

1.గ్యారోళ్ళు సంతోష్ (30), తండ్రి పెద్ద చెన్నయ్య, కంపమల్ల గ్రామం, కోయిలకుంట్ల మండలం.

2.శ్రీరాముల విజయభాస్కర్ (29), తండ్రి భాస్కర్, కంపమల్ల గ్రామం, కోయిలకుంట్ల మండలం.

3.గోపిరెడ్డి నాగేంద్ర (29), తండ్రి జయచంద్ర, కంపమండ్ల గ్రామం, కోవెలకుంట్ల మండలం.

4.గుండ్లకుంట్ల వరలక్ష్మి (ఆడ వ్యక్తి), ఆళ్లగడ్డ.

నిందితులలో ఒకరైన గుండ్లకుంట్ల వరలక్ష్మి కి బాధితుడైన సంజీవరాయుడు స్వయాన బాబాయి. ఆమె ఇచ్చిన సమాచారం ఆధారంగానే మిగతా నిందితులు దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

పోలీసులు నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు:

నగదు: ?1,27,500/-

బంగారం:లి

ఒక బంగారు ఉంగరం (4.3 గ్రాములు)

రెండు జతల బుట్ట కమ్మలు (6.1 గ్రాములు)

రెండు జతల సాధారణ కమ్మలు (4.8 గ్రాములు)

ఒక బంగారు గొలుసు (12 గ్రాములు)

మొత్తం బంగారు సుమారు-3 తులాలు.

నిందితులను అరెస్ట్ చేసి తదుపరి విచారణ నిమిత్తం జ్యుడిషియల్ కస్టడీ కొరకు కోర్టుకి పంపినట్లు పోలీసులు తెలిపారు.

**అభినందించిన ఎస్పీ, డీఎస్పీ.**

చోరీ జరిగిన వారం రోజుల వ్యవధిలోనే కేసును చేధించిన ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, ఎస్ఐ జయప్ప మరియు కానిస్టేబుల్లు రఫీ, అక్బర్ మరియు హెూంగార్డు శేఖర్ లను జిల్లా ఎస్పీ , ఆళ్లగడ్డ డిఎస్పీ అభినందించారు.

# స్వచ్ఛంద సంస్థ మోసాలపై ఆగ్రహించిన దివ్యాంగ నాయకులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 09:** శనివారం ఉదయం 11 గంటలకు దాదాపు 100 మంది దివ్యాంగులతో భారీ ర్యాలీతో రాయలసీమ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు న్యాయవాది అన్నమయ్య బాలసుబ్బయ్య మరియు డిజేబుల్ వెల్ఫేర్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డిపి మస్తాన్వలి మరియు వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు మరియదాసు మరియు దివ్యాంగుల హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు సుధాకర్ వారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగినది. అనంతరం టూ టౌన్ ఎస్ఐ సురేష్ మరియు ఏఎస్ఐ రామకృష్ణ వారి సిబ్బంది వచ్చి మీ సమస్య ఏమి వికలాంగుల నాయకులతో చర్చించడం జరిగినది. వారితో వికలాంగుల నాయకులు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందుగల పాములేటి యోగాశ్రమం కు ఎదురుగా ఉన్న జిల్లా వికలాంగుల పునర్వాస కేంద్రం నిర్వహిస్తున్నటువంటి సంస్థ ఎం ఎం రూరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న వ్యక్తి దాదాపుగా




16 నెలల నుండి అక్కడ పని చేస్తున్న దివ్యాంగులకు ఇప్పటివరకు 22 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ఇప్పటివరకు అక్కడ పనిచేసే దివ్యాంగ ఉద్యోగస్తులకు ఒక్క రూపాయి కూడా జీతం ఇవ్వనందున ఈ సమస్యను నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి వికలాంగుల నాయకులను ఆశ్రయించడంతో వికలాంగుల నాయకులు స్పందించి ఈ దినం దివ్యాంగుల నాయకులందరూ కలిసి భారీ ఎత్తున టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగినది జరగడానికి గల కారణం గతంలో పనిచేసే సీఐ ఇస్మాయిల్ దివ్యాంగులు పోయి ఫిర్యాదు చేస్తే రేపు రా ఎల్లుండి రా పిలిపిస్తానని కాలయాపనం చేయడం వలన అదే విధంగా సిఐ ఒకరోజు పిలిపించగా సంస్థ అధినేత ఇస్మాయిల్ ను పిలిపించి సిఐ ఆధ్వర్యంలో ప్రస్తుతానికి రెండు నెలల జీతం ఇస్తాను పది రోజుల తర్వాత మిగతా పదం 14 నెలల జీతం ఇస్తాను అని చెప్పి వెళ్లిపోవడం జరిగినది. సంస్థ అధినేత గతంలో ఉన్నటువంటి సీఐ ఇద్దరూ కుమ్మక్కై వికలాంగులకు అన్యాయం చేయడం వలన వికలాంగులు ఆగ్రహం వ్యక్తం చేసి ఈ మహా ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల పునర్వాస కేంద్రం సిబ్బంది వి వెంకటేశ్వర్లు దివ్యాంగుడు ఎస్ దానం బాబు దివ్యాంగుడు మోహన్ రెడ్డి నాగరాజు వికలాంగులు మరియు వికలాంగుల శ్రేయోభిలాషులు ఇన్ చంద్ర గౌడ్ గోపాల్ రమేష్ రాజు జరిన శివనాగమ్మ రవి తిరుపం జైలాం తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అవతరించడం అదృష్టం.

## ప్రపంచ వ్యాప్తంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా భక్తులు ఉండడం రాయలసీమకే గర్వకారణం.

**-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 09:** రాయలసీమలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా అవతరించడం అదృష్టమని, ప్రపంచ వ్యాప్తంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా భక్తులు ఉండడం రాయలసీమకే గర్వకారణమని, రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు, రాఖీ పౌర్ణమి వేడుకలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ సత్య సాయి బాబా మన రాయలసీమలో అవతరించడం మన అందరి అదృష్టం ఎందుకంటే భారతదేశాన్ని ఏనాడు దాటకుండానే ప్రపంచ దేశాలలో కూడా సత్యసాయి భక్తులు ఉన్నారంటే అది మనం గర్వించదగ్గ విషయమని, శ్రీ భగవాన్ సత్యసాయిబాబా పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, దేశంలోనే అత్యంత కరువు ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లాకు నీటి ఎద్దడితో బాధపడుతున్నప్పుడు ప్రభుత్వం కూడా చేపట్టలేని విధంగా గొప్పగా ఆ జిల్లా దాహార్తిని తీర్చడం అది సత్యసాయి బాబాకే దక్కిందన్నారు. నంద్యాల యోగ సభ్యులు, పట్టణ ప్రజలు శ్రీ భగవాన్ పుట్టపర్తి సాయిబాబా వారి 100 సంవత్సరాల జయంతి సందర్భంగా 100 సేవా కార్యక్రమాలు, 100 భజనలు, 100 సత్సంగాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సత్యసాయి ధ్యానమండలి వ్యవస్థాపకులు బిక్షమయ్యగురూజీ లు మాట్లాడుతూ వంద రోజులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అనేది సామాన్యమైన విషయం కాదన్నారు ఇది యోగా సభ్యులకి వీలవుతుంది కానీ ఇతరులు ఎవరు కూడా అన్ని రోజులు చేయలేరు అన్నారు, అటువంటి బాధ్యతాయుతమైన కార్యక్రమాన్ని నిస్వార్ధంగా సమాజానికి సేవ చేయాలనే సత్ సంకల్పంతో సేవలు చేస్తున్న ఆయుష్ యోగా సేవాసమితి సభ్యులను, గురూజీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, నిర్వాహకులు ఆనందగురూజీ, కాంట్రాక్టర్లు సుబ్బారెడ్డి, మహేష్ నాయుడు, ఉపాధ్యాయులు వసుమతి, ఆంజనేయులు, ధనుంజయ వర్మ, వెంకటేశ్వర్లు, సులోచన, అపర్ణ తదితరులు పాల్గొని పేద విద్యార్థులకు నాలుగు సైకిళ్ళు, నగదు సహాయం చేశారు.

# పులివెందుల కావాలి...

# హీటెక్కి పోతోందిగా !

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 09:** ఏపీ రాజకీయాలలో ఇపుడు హాట్ ఫేవరేట్ ఏదీ అంటే పులివెందుల జెడ్పీటీసీ సీటు. ఏపీలో వందల్లో జడ్పీటీసీ సీట్లు ఉన్నాయి. కానీ ఏ సీటుకూ లేని ప్రత్యేకత పులివెందులకు ఉంది. అన్నీ ఒక ఎత్తు. పులివెందుల మరో ఎత్తు. అందుకే ఈ సీటు కోసం కూటమి వర్సెస్ వైసీపీగా పోరు సాగుతోంది. రెండు వైపులా మోహరించి అంతా సర్వ శక్తులూ ఒడ్డుతున్నారు. 2024 తరువాత మరోసారి : ఏపీలో 2024 ఎన్నికలు టీడీపీకి తన మొత్తం రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అద్భుతాలను సృష్టించింది. 144 సీట్లకు టీడీపీ పోటీ చేస్తే తొమ్మిది సీట్లను మాత్రమే కోల్పోయి అన్నింటినీ గెలుచుకుంది. ఆ విధంగా స్వీట్ విక్టరీగా టీడీపీ హిస్టరీలో నమోదు అయింది. అయితే ఇపుడు అలాంటి స్వీటెస్ట్ విక్టరీ కోసం టీడీపీ చూస్తోంది. అదే పులివెందుల జెడ్పీటీసీ సీటు. బాబు కోరిక అదే : పులివెందుల జెడ్పీటీసీ సీటును గెలుచుకుని రండి అని ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు కూటమి పార్టీలకు ఒక గట్టి టార్గెట్ ఇచ్చారు. ఆయన కూటమి పార్టీలకు చెందిన నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతా కలసి పట్టుదలగా పనిచేస్తే జెడ్పీటీసీ టీడీపీ వశం అవుతుందని అన్నారు. గెలుచుకుని రండి అభివృద్ధి ఏంటో చేసి చూపిద్దామని బాబు చెప్పారు. జగన్ చేయని విధంగా అభివృద్ధిని టీడీపీ కూటమి చేసి చూపిస్తుందని హామీ ఇచ్చారు. తానే పులివెందుల అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి పెడతాను అని కూడా బాబు చెప్పారు.. బాబు నిర్వహించిన ఈ



టెలికాన్ఫరెన్స్ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర కూటమి నేతలు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే కడప జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత అయితే రెండు జెడ్పీటీసీ సీట్లూ టీడీపీవే అని సంచలన ప్రకటన చేశారు. కడప జిల్లాలోని ఒంటిమెట్ట, పులివెందులలలో రెండు జెడ్పీటీసీలకు ఉప ఎన్నిక ఈ నెల 12న జరగనుంది. దాంతో ఇంచార్జి మంత్రిగా ఆమె కూడా పూర్తి దృష్టి ఆ వైపు పెట్టారు. గత ఏడాది కాలంగా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేశామని ఆ కార్యక్రమాలే టీడీపీని గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేసారు. తమవి సూపర్ సిక్స్ పథకాలు అని వైసీపీవి రప్పా రప్పా రాజకీయాలని ఆమె విమర్శించారు. ప్రజలు ఈ విషయం అర్థం చేసుకున్నారు కాబట్టి సంచలన ఫలితాలు నమోదు అవుతాయని ఆమె జోస్యం చెప్పారు. కడప రెడ్డమ్మ జోరు : ఇదిలా ఉంటే కడప ఎమ్మెల్యేగా ఉన్న మాధవీ రెడ్డి సవాల్ గా పులివెందుల జెడ్పీటీసీ సీటుని తీసుకున్నారు. ఆమె విస్తృతంగా జనంలో పర్యటిస్తున్నారు. కడపలో వైసీపీని చాలా ఏళ్ళ తరువాత టీడీపీ ఓడించింది. ఆ క్రెడిట్ ని తన ఖాతాలో వేసుకున్న మాధవీ రెడ్డి వై నాట్ పులివెందుల అంటున్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో వైఎస్సార్ కుటుంబానికి కంచుకోట లాంటి పులివెందుల సీటుని గెలుచుకుంటే ఆ మజాయే వేరు కదా అన్నదే కూటమి నేతల ఆలోచనగా ఉంది. దాంతో వ్యూహ రచనను పదునుగానే అమలు చేస్తున్నారు/ వైసీపీ ధీటుగానే : మరో వైపు చూస్తే వైసీపీ కూడా తమ సొంత సీటుని వదులుకునేది లేదని పట్టుదలగా పనిచేస్తోంది. జగన్ అంటే అభిమానం ఉన్న వారు అంతా పులివెందులలో ఉన్నారు అని వారు ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తారు అని అంటున్నారు. అంతే కాదు ఈసారి ఎన్నికల్లో మళ్ళీ గెలిచి వైసీపీ సత్తా ఏమిటో చూపిస్తామని అంటున్నారు. మొత్తానికి చూస్తే పులివెందుల హోరా హోరీగానే ఉంది అని అంటున్నారు.

# టీడీపీకి పట్టం కట్టేందుకు పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారు: పార్థసారథి

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 09:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని మంత్రి పార్థసారథి ధీమా వ్యక్తం చేశారు. పులివెందుల ప్రజల నుంచి టీడీపీకి మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. వైసీపీ హయాంలో అంతులేని అవినీతి, అక్రమాలు జరిగాయని... దీంతో పులివెందుల ప్రజలు టీడీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పట్ల విజన్ కనిపించలేదని... బటన్ నొక్కాం, పని అయిపోయింది అనుకున్నారని పార్థసారథి ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఇచ్చామని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించలేదని విమర్శించారు. జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా చెరువులు నింపలేకపోయారని ఎద్దేవా చేశారు. పులివెందులలో గృహ నిర్మాణం కూడా దారుణంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయలసీమలో స్టీల్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని చెప్పారు.




# రాఖీ పండుగ ఎఫెక్ట్....

## హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 09:**
రాఖీ పౌర్ణమి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. పండగ రద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

హైదరాబాద్ నగర శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా వాహనాలతో నిండిపోయాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది.

మరోవైపు, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద కూడా ఇదే తరహా పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపుగా స్తంభించిపోవడంతో, వాహనాలు ముందుకు కదలలేని దుస్థితి ఏర్పడింది. ఈ ఊహించని ట్రాఫిక్ జామ్ వల్ల గంటల తరబడి ప్రయాణం సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు అండగా నిలిచారు : మంత్రి నారా లోకేశ్

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 09:**
సూపర్ స్టార్ రజనీకాంత్‌పై ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రజనీకాంత్ సినీ ప్రస్థానంలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, తమ కుటుంబానికి కష్టకాలంలో ఆయన అందించిన మద్దతును గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు లోకేశ్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు."రజనీకాంత్ శకంలో మనం జీవించడం అదృష్టం. ఆయన చిత్ర పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని లోకేశ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆయన తమ కుటుంబంతో రజనీకి ఉన్న అనుబంధాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. "మా కుటుంబం అత్యంత కష్ట కాలంలో ఉన్నప్పుడు రజనీకాంత్ గారు మాకు అందించిన అచంచలమైన మద్దతును ఎప్పటికీ మర్చిపోలేను" అని లోకేశ్ భావోద్వేగంగా తెలిపారు.



ఈ సందర్భంగా రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ' చిత్ర బృందానికి విజయం చేకూరాలని ఆకాంక్షించారు. అంతేకాదు, స్పెషల్ గా ఎడిట్ చేసిన రజనీకాంత్ పవర్ హౌస్ వీడియోను కూడా లోకేశ్ పంచుకున్నారు.

# ప్రయాణికులకు రైల్వే 'రౌండ్ ట్రిప్' రాయితీ

పండగల వేళ ప్రయాణికులకు రైల్వే ఆఫర్ ప్రకటించింది. 'రౌండ్ ట్రిప్' పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. దీని ద్వారా ప్రయాణ ఖర్చులో ప్రయాణికులకు కొంత మేరకు తగ్గించాలని నిర్ణయించింది. అయితే రిటర్న్ జర్నీ చేసినప్పుడే ప్రయాణికులకు అది వర్తిస్తుంది. రిటర్న్ టికెట్ బుక్ చేసుకుంటే 20శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించింది. దీని ద్వారా పండగల సమయంలో ముందస్తు టికెట్‌ను బుకింగ్‌ను ప్రోత్సహించినట్లు అవుతుంది. తద్వారా రైల్వేపై ఒత్తిడి కూడా తగ్గనుంది. ఆగస్టు 14 నుంచి బుకింగ్‌లు ప్రారంభిస్తున్నట్లు, అక్టోబర్ 13 నుంచి 26 నడుమ జరిపే ప్రయాణాలకు ఇది వర్తిస్తుందని రైల్వే వెల్లడించింది. దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.



# ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి బెన్ డకెట్ కోచ్ డిమాండ్ ఇంతకీ వివాదం ఏంటంటే.

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసి పోయినా ఇందుకు సంబంధించి వివాదం



కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఈ సిరీస్‌లో డకెట్‌నుఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. ఈ సిరీస్‌లో డకెట్‌ను భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపో టీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

# భారత్‌కు సులువైన డ్రా

న్యూఢిల్లీ: గువాహటి వేదికగా అక్టోబర్ 6 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్న బీడబ్ల్యూఫ్ వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో ఆతిథ్య భారత్‌కు సులువైన డ్రా దక్కింది. శుక్రవారం అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) టోర్నీకి సంబంధించిన డ్రాను విడుదల చేసింది. ఇందులో రెండో సీడ్ భారత జట్టు గ్రూపు-హెచ్‌లో హాంకాంగ్, చైనా, నేపాల్, ఘనాతో కలిసి పోటీపడనుం ది. 2008 తర్వాత తొలిసారి భారత్‌లో జరుగుతున్న టోర్నీలో మొత్తం 37 జట్లు బరిలో ఉన్నాయి. ప్రతీ గ్రూపులో టాప్‌లో నిలిచే జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. గ్రూపు-ఏలో టాప్‌సీడ్ థాయ్‌లాండ్‌తో పాటు డెన్మార్క్, స్లోవేనియా, కుక్ ఐస్లాండ్స్, డిఫెండింగ్ చాంపియన్ థాయ్‌లాండ్ ఉన్నాయి. ఈసారి టోర్నీలో కొత్త ఫార్మాట్‌తో పోటీలు జరుగనున్నాయి.రిలే ఫార్మాట్‌లో 45 పాయింట్లు చేరుకున్న టీమ్..సెట్ గెలుచుకుంటుంది. బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ప్లేయర్లు నేరుగా



బీడబ్ల్యూఎఫ్ టోర్నీలో ఆడనుండగా, మిగిలిన బెర్తులను ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు జరిగే సెలెక్షన్ ట్రయల్స్ ద్వారా ఎంపిక చేయనున్నారు.

# విరాట్ కోహ్లీ కొత్త లుక్ చూశారా రెండు నెలల విరామం తర్వాత ప్రాక్టీస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తర్వాత దాదాపు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మళ్లీ సాధన ప్రారంభించాడు. ఐపీఎల్ తర్వాత టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చిన కోహ్లీ గతేడాదే టీ-20లకు కూడా వీడ్కోలు పలికాడు. కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 19-25 మధ్య ఆస్ట్రేలియాలో టీమిండియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడబోతోంది ఆ వన్డే సిరీస్‌కు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కోహ్లీ ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి లండన్‌లోనే నివసిస్తున్న కోహ్లీ అక్కడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిన్ పర్యవేక్షణలో కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. సాధన అనంతరం అమిన్‌తో కలిసి దిగిన ఫొటోను కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. తనకు సహాయం చేసినందుకు అమిన్‌కు కోహ్లీ ధన్యవాదాలు తెలియజేశాడు.ఆ ఫొటోలో కోహ్లీ




కొత్త లుక్‌లో కనిపించాడు. ఆ ఫొటోలో కోహ్లీ పూర్తిగా తెల్లటి గెడ్డంతో కనిపిస్తున్నాడు. కోహ్లీ గెడ్డం ఇంతకు ముందే నెరిసినప్పటికీ దానికి రంగు వేసుకునేవాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ గెడ్డానికి రంగు వేసుకోవడం మానేశాడు. గత నెలలో లండన్‌లో టీమిండియా ఆటగాళ్లతో కలిసి కోహ్లీ ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం గురించి కోహ్లీ ఆ కార్యక్రమంలో మాట్లాడుతూ.. గెడ్డానికి నాలుగు రోజులకు ఒకసారి రంగేసుకుంటున్న తాను టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించకుండా ఎలా ఉంటానని వ్యాఖ్యానించాడు.

# విరాట్ కోహ్లీ ఎంఎస్ ధోని ఎవరి దగ్గర ఎక్కువ డబ్బులున్నాయో తెలుసా

భారత క్రికెట్ చరిత్రలో అత్యంత లెజెండ్ క్రికెటర్లు అయిన విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ మైదానంలోనే కాకుండా సంపాదనలో కూడా ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. వీరిద్దరూ కేవలం ఆటతోనే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాలు, పెట్టుబడుల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించారు. 2025లో ప్రోబో నివేదిక ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజాల మొత్తం సంపద ఎంత, ఆస్తుల విలువ సుమారు %వి%127 మిలియన్లు (సుమారు రూ. 1,050 కోట్లు). క్రికెట్, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాల ద్వారా కోహ్లీ భారీగా సంపాదిస్తున్నాడు. బీసీసీఐ కాంట్రాక్ట్,ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో అతని ఒప్పందం ద్వారా భారీ



జీతం పొందుతున్నాడు. ప్యూమా, ఎంఆర్ఎఫ్, ఆడి, బూస్ట్ వంటి పెద్ద బ్రాండ్లతో కోట్ల రూపాయల ఒప్పందాలు ఉన్నాయి. (దుస్తుల బ్రాండ్), (జిమ్ చైన్), వన్8, డిజిట్ ఇన్సురెన్స్, బ్లూ ట్రైబ్,వంటి స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుండి రిటైర్ అయినప్పటికీ కోహ్లీ పాపులారిటీ, సంపాదన ఏమాత్రం తగ్గలేదు. ఎంఎస్ ధోనీ విషయానికి వస్తే.. ఆయన మొత్తం ఆస్తుల విలువ సుమారు %వి%123 మిలియన్లు (సుమారు రూ. 1,000 కోట్లు). ధోనీ క్రికెట్‌తో పాటు వ్యాపార ప్రపంచంలోనూ తనదైన ముద్ర వేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ధోనీ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా భారీ జీతం పొందుతున్నాడు. రీబాక్, డ్రీమ్11, ఇండిగో పెయింట్స్ వంటి పెద్ద బ్రాండ్లతో బ్రాండ్ డీల్స్ ద్వారా కోట్లు సంపాదిస్తున్నాడు. సెవెన్ అనే లైఫ్‌స్టైల్ బ్రాండ్, (ఫుట్‌బాల్ జట్టు)ఫిట్‌నెస్ చైన్‌లో వాటాలు, ఇతర పెట్టుబడుల ద్వారా ధోనీ సంపాదన అధికంగా ఉంది.

# భారత్ విమానాలకు గగనతలం మూసివేత రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ )పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ. 4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ. 410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది. పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ. 4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం.. విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ



దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగి స్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగిం చుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుం టాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీ యంగా ఉంటుందని ఆర్థిక వేత్తలు పేర్కొం టున్నారు పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపో కలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు %వి%232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం 300,000 వరకూ ఉంటుందని అంచనా

# టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్

దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే.. ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్ న్యూఢిల్లీ, ఆగస్టు 8: దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. ఇదిలావుంటే వచ్చే ఏడాది ప్రపంచ వాణిజ్యం ట్రంప్ టారిఫ్‌లతో ప్రభావితం కాగలదని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో) హెచ్చరించింది. ట్రేడ్ గ్రోత్ అంచనా మునుపు వేసినట్టుగా 2.5 శాతంగా ఉండదని, 1.8 శాతానికే పరిమితం కాగలదన్నది. అయితే ఈ ఏడాది వాణిజ్య వృద్ధి 0.9 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. సుంకాల




భయంతో ఆయా దేశాలు పెద్ద ఎత్తున దిగుమతులకు దిగుతుండటమే ఈ వృద్ధికి కారణమని చెప్పుకొచ్చింది.మరోవైపు అమెరికాతోపాటు మరికొన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలకు చర్చలు జరుపుతున్నామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కాగా, టారిఫ్ నిర్ణయాలు విఫలమయ్యాయని ట్రంప్‌కు వచ్చే 6-9 నెలల్లో అవగతమవుతుందని ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు మండలి సభ్యుడు నీల్‌కాంత్ మిశ్రా అన్నారు. ఇక అమెరికాతో వాణిజ్య ఒప్పందం సందర్భంగా భారత్ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సూచించారు. యూరోపియన్ యూనియన్‌తో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి గట్టిగా ప్రయత్నించాలని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అర్వింద్ పనగరియా సలహా ఇచ్చారు.

# : ఐసీఐసీఐ బ్యాంక్ షాక్ ఇకపై మినిమం అకౌంట్ బ్యాలెన్స్ రూ.50 వేలకు పెంపు

మీరు ఐసీఐసీఐ బ్యాంక్ అకౌంట్ వాడుతున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ అకౌంట్ మినిమం బ్యాలెన్స్ విషయంలో కొత్త రూల్ తీసుకొచ్చింది. దీని ప్రకారం ముఖ్యంగా మెట్రో, అర్బన్ ఏరియాల్లో సేవింగ్స్ అకౌంట్‌లకు మినిమం బ్యాలెన్స్ రూ. 10,000 నుంచి ఏకంగా రూ. 50,000కి పెంచేసింది. ఈ కొత్త రూల్ ఆగస్టు 1, 2025 తర్వాత ఓపెన్ అయ్యే అన్ని కొత్త అకౌంట్‌లకు వర్తిస్తుంది. ఈ విషయం శనివారం బ్యాంక్ విడుదల చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా దీంతోపాటు సెమీ-అర్బన్, రూరల్ ఏరియాల్లో కూడా మినిమం బ్యాలెన్స్ పెంచారు. సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఇప్పటి వరకు రూ. 5,000 మినిమం బ్యాలెన్స్ ఉంటే, ఇప్పుడు అది రూ. 25,000కి పెరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల బ్రాంచ్‌లలో రూ. 2,500 నుంచి రూ. 10,000కి పెంచారు. అంటే, ఇప్పుడు ఎక్కడైనా సరే, అకౌంట్‌లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.కొత్త సర్వీస్ ఛార్జీలు మినిమం బ్యాలెన్స్‌తో పాటు, బ్యాంక్ క్యాష్ ట్రాన్సాక్షన్ లపై కూడా కొత్త ఛార్జీలు విధించింది. ఇప్పుడు ఒక నెలలో మూడు ఫ్రీ క్యాష్ ట్రాన్సాక్షన్‌ల తర్వాత, అదనపు ట్రాన్సాక్షన్‌లకు (డిపాజిట్ లేదా విత్‌డ్రాయల్) రూ. 150 వసూలు చేస్తారు. అంటే, బ్రాంచ్‌లో లేదా ఏటీఎంలో క్యాష్ డిపాజిట్ లేదా విత్‌డ్రా చేస్తే, మూడు ట్రాన్సాక్షన్‌లు ఫ్రీ, ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 150 చెల్లించాల్సి ఉంటుంది. సెలవు రోజుల్లో డిపాజిట్




చేసినాఅంతేకాదు నాన్-బ్యాంకింగ్ అవర్స్‌లలో లేదా హాలిడేస్‌లో ఏటీఎం ద్వారా క్యాష్ డిపాజిట్ చేస్తే, నెలలో టోటల్ ట్రాన్సాక్షన్ రూ. 10,000 దాటితే, ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 50 వసూలు చేస్తారు. మెట్రోలలో ఐసీఐసీఐ కాని ఏటీఎంలలో ట్రాన్సాక్షన్‌లు చేస్తే, మొదటి మూడు ఉచిత ట్రాన్సాక్షన్‌ల తర్వాత, ఫైనాన్షియల్ ట్రాన్సా క్షన్‌కి రూ. 23, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కి రూ. 8.50 ఛార్జ్ చేస్తారు. ఈ లిమిట్ ఫైనాన్షియల్, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సా క్షన్‌లను కలిపి కౌంట్ చేస్తారు. మెయింటైన్ చేయకపోతే ఎలాఆగస్టు 1, 2025 తర్వాత కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసినవాళ్లు ఈ కొత్త మినిమం బ్యాలెన్స్ రూల్స్‌ని తప్పక పాటించాలి. ఒకవేళ ఈ బ్యాలెన్స్ మెయింటైన్ చేయకపోతే, పెనాల్టీ చెల్లించాల్సి వస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్‌లో మినిమం బ్యాలెన్స్‌ని క్వార్టర్లీ బేసిస్‌లో ట్రాక్ చేస్తారు. అంటే, మీ అకౌంట్ బ్యాలెన్స్ రూ. 50,000 కంటే తక్కువగా ఉన్న రోజులు (షార్ట్‌ఫాల్ డేస్) ఉన్నా, ఆ క్వార్టర్‌లో మిగిలిన రోజుల్లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేస్తే, సగటు బ్యాలెన్స్ లిమిట్‌లోకి వస్తే పెనాల్టీ ఉండదు. కాబట్టి, మీ అకౌంట్ బ్యాలెన్స్‌ని క్వార్టర్‌లో సరిగ్గా బ్యాలెన్స్ చేసుకుంటే సరిపోతుంది. ఉద్యోగం పోయిన తర్వాత లోన్ చెల్లించాలా? మారటోరియం?ఆగస్టులో 15 రోజులు బ్యాంకులకు సెలవులు.

# 'మాస్ జాతర' టీజర్ డేట్ ఫిక్స్...

## అభిమానులకు రవితేజ రాఖీ కానుక!




మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమా నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. రాఖీ పండుగను పురస్కరించుకుని చిత్ర బృందం ఈ సినిమా టీజర్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 11న ఉదయం 11:08 గంటలకు 'మాస్ జాతర' టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో సోషల్ మీడియాలో సందడి మొదలైంది. ఈ చిత్రాన్ని వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు. అందులో భాగంగానే ఇప్పుడు టీజర్ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాలో రవితేజ సరసన క్రేజీ హీరోయిన్ శ్రీలీల మరోసారి జోడీ కడుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.'మాస్ జాతర' చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. పండగ సీజన్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# చాలా గ్యాప్ తర్వాత వద్దే నవీన్ రీఎంట్రీ

ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన నటనతో అలరించిన హీరో వద్దే నవీన్ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన కేవలం హీరోగానే కాకుండా, నిర్మాతగా, కథా రచయితగా బహుముఖ పాత్రలు పోషిస్తూ 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్ర బృందం నేడు రాఖీ పౌర్ణమి సందర్భంగా విడుదల చేసింది. ఆసక్తికరమైన ఈ పోస్టర్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.వివరాల్లోకి వెళితే, వద్దే నవీన్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత అయిన స్వర్గీయ వద్దే రమేశ్ వారసత్వాన్ని కొనసాగించేందుకు నడుం బిగించారు. ఒకప్పుడు ఎన్టీఆర్‌తో 'బొబ్బిలి పులి', చిరంజీవితో 'లంకేశ్వరుడు' వంటి భారీ చిత్రాలను నిర్మించిన 'విజయ మాధవి కంబైన్స్' సంస్థ ఎంతటి పేరు ప్రఖ్యాతులు సంపాదించిందో తెలిసిందే. ఇప్పుడు అదే స్ఫూర్తితో వద్దే నవీన్ 'వద్దే క్రియేషన్స్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించారు. వద్దే జిష్ణు సమర్పణలో వస్తున్న ఈ చిత్రానికి కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ సినిమాకు దర్శకుడితో పాటు వద్దే నవీన్ కూడా కథ, స్క్రీన్ ప్లే అందించారు. మే 15న ప్రారంభమైన ఈ చిత్రం చిత్రీకరణ అత్యంత వేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే, సినిమాలో కామెడీకి పెద్దపీట వేసినట్లు స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో వద్దే నవీన్ సరసన రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రఘు బాబు, సాయి శ్రీనివాస్, దేవీ ప్రసాద్, బాబా మాస్టర్, శిల్పా తులస్కర్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి కల్యాణ్ నాయక్ సంగీతాన్ని అందిస్తుండగా, కార్తీక్ సుజాత సాయికుమార్ సినిమాటోగ్రాఫర్‌గా, విజయ్ ముక్తావరపు ఎడిటర్‌గా సాంకేతిక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత వద్దే నవీన్ పూర్తిస్థాయి పాత్రలో వస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.




# థ్రిల్లింగ్ ట్రైలర్‌కానిస్టేబుల్ కనకం.



వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్‌లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. ఆగస్ట్ 14 నుంచి ఈ సిరిస్ ఈటీవి విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కానిస్టేబుల్ కనకం ట్రైలర్‌ని లాంచ్ చేసి యూనిట్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ..'డైరెక్టర్ ప్రశాంత్ ఈ సిరీస్‌ని చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఒక అమ్మాయి గౌరవం పెంచేలా ఈ సిరీస్ ఉంటుంది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, రాజీవ్ కనకాల, అవసరాల శ్రీనివాస్, ఈటీవీ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీలో అవకాశాలకు టాలెంట్ మాత్రమే సరిపోదు

సినీ ఇండస్ట్రీలోకి రావడం ఎవరికైనా అంత ఈజీ కాదు. ఇండస్ట్రీలోకి రావాలంటే ఇంట్లో ఎదురింపుల నుంచి మొదలు పెడితే ఆఖరికి ఆడిషన్, సెలక్షన్ వరకు అన్నీ కష్టాలే. ఏదీ అంత సులభంగా జరగదు. అయితే కష్టపడినా అందరికీ అవకాశాలు దక్కవు. అవకాశమొచ్చినా ప్రతీ ఒక్కరూ సక్సెస్ అవుతారనే గ్యారెంటీ కూడా లేదు. ఇక సక్సెస్ లేకపోతే మరో ఛాన్స్ కూడా రాదు. సాధారణ వ్యక్తులకు ఇండస్ట్రీలోకి రావడమే గొప్ప ఘనత అయితే ఇండస్ట్రీ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వాళ్లకు మాత్రం అది పెద్దగా కష్టమేమీ అనిపించదు. నార్మల్ పీపుల్ తో పోలిస్తే వారికి ఇండస్ట్రీలోకి చాలా ఈజీ యాక్సెస్ ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. బాలీవుడ్ నటి మౌనీ రాయ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇదే విషయంపై మాట్లాడగా, ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే ఏదైనా.. సినీ బ్యాక్ గ్రౌండ్ లేకపోతే ఎంత పెద్ద సినిమాల్లో నటించినా లాభముండదని చెప్పారు మౌనీ రాయ్. బయటి వ్యక్తులు ఛాన్సుల కోసం ఎప్పుడూ ప్రయత్నిస్తూ పోరాటం చేస్తూనే ఉండాలని, అలా చేసినా అవకాశాలు ఎక్కువగా రావని, అందుకే తాను ఏ చిన్న ఆఫర్ వచ్చినా చేస్తానని చెప్పారు. తాను ఇప్పటికే చాలా సినిమాల్లో నటించినా, ఇప్పటికీ ఆడిషన్స్ ఇస్తానని తెలిపారు. బ్రహ్మాస్త్ర తర్వాత అవకాశాలొస్తాయనుకున్నా బ్యాక్ గ్రౌండ్ లేని వారికి కూడా ఆడిషన్స్ చేసి ఛాన్సులు ఇవ్వాలని ఎవరూ అనుకోరని, ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో బయటి వారు ఎదుర్కొంటోన్న సవాళ్ల గురించి ఆమె ప్రస్తావించారు. టాలెంట్ ఉన్నప్పటికీ ఛాన్సులు రావని, ఛాన్సులు రావడం ఎంతో కష్టమని చెప్పారు. బ్రహ్మాస్త్ర సినిమా తర్వాత తనకు వరుస ఛాన్సులొస్తాయనుకున్నానని, కానీ ఆ సినిమా సక్సెస్ కూడా తనకు ఛాన్సులు తీసుకురాలేదని చెప్పారు.



# మహేష్ మెడలో లాకెట్..




## మహేశ్ సినిమాపై రాజమౌళి కీలక ప్రకటన

ఈసూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రానున్న భారీ చిత్రం 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) గురించి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం రాజమౌళి ఒక కీలక ప్రకటన చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. సినిమా స్థాయిని తెలియజేసే ఒక ప్రత్యేకమైన అప్‌డేట్‌ను ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ విషయంపై తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా రాజమౌళి ఒక సందేశాన్ని పంచుకున్నారు. "ఈ సినిమా కథ, దాని పరిధి చాలా విస్తృతమైనవి. కేవలం ఫోటోలు లేదా ప్రెస్ కాన్ఫరెన్స్‌లతో దానికి న్యాయం చేయలేం. అందుకే మేము ఈ సినిమా సారాంశాన్ని, లోతును, మేం సృష్టిస్తున్న ప్రపంచాన్ని మీకు చూపించేందుకు ప్రత్యేకంగా ఒక ప్రదర్శనను సిద్ధం చేస్తున్నాం. ఇది ముందెన్నడూ చూడని విధంగా ఉంటుంది. మీ ఓపికకు ధన్యవాదాలు" అని జక్కన్న రాసుకొచ్చారు.ఇదిలా ఉండగా, ఈ సినిమాలో మహేశ్ బాబు డూప్ సాయం లేకుండా స్వయంగా స్టంట్స్ చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా, రాజమౌళి తన ఆస్థాన సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్‌కు బదులుగా ఈ ప్రాజెక్టుకు మరొకరిని ఎంచుకోవడం కూడా చర్చనీయాంశమైంది. 'మగధీర', 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్‌లకు సెంథిల్ కుమార్ ఛాయాగ్రాహకుడిగా పనిచేసిన విషయం తెలిసిందే.యాక్షన్ అడ్వెంచర్‌గా, చారిత్రక, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఒడిశాలో కొంత భాగం షూటింగ్ పూర్తయింది. మహేశ్ బాబుతో పాటు బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# దుల్కర్ 'పసి మనసే'.. వింటేజ్ స్టైల్ లో ఇలా..




మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్.. తెలుగులో వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తన స్క్రిప్ట్ ఎంపికలు, నటనతో ఆకట్టుకుంటున్నారు. రీసెంట్ గా లక్కీ భాస్కర్ మూవీతో మంచి హిట్ అందుకున్నారు. ఇప్పుడు కాంత మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. కోలీవుడ్ డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో యంగ్ బ్యూటీ మిస్టర్ బచ్చన్, కింగ్ డమ్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్నారు. టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి కీలక పాత్ర పోషిస్తున్నారు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్ డ్రాప్ లో సినిమా రూపొందుతోంది. మానవ బంధాలు, సామాజిక మార్పులతో గొప్ప అనుభూతిని పంచేలా ఉండనుంది. దక్షిణ భారత సినిమా ప్రారంభ రోజులకు నివాళిగా రూపొందుతోంది. సెప్టెంబర్ 12వ తేదీన పాన్ ఇండియా రేంజ్ లో విడుదల కానుంది. దీంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. రీసెంట్ గా మేకర్స్ టీజర్ రిలీజ్ చేయగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అందులో దుల్కర్ వింటేజ్ లుక్ లో అద్భుతంగా కనిపించి అంచనాలను పెంచారు. ఇప్పుడు పసి మనసే సాంగ్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఆ మెలోడీ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మ్యూజిక్ లవర్స్ ను ఫుల్ గా ఆకట్టుకుంటోంది